


సాయి సూర్య

నల్గొండ, సూర్యపేట, యాదాద్రి

శుక్రవార 31 జనవరి 2025 | పేజీలు : 4


# చిన్న వయసులోనే ప్రజా సేవకు ప్రజల ఆశీర్వాదం...

















- ప్రజాసేవకే ప్రజల్లోనే ఉంటా.....
- ప్రజల ఆశీర్వాదంతో ఐదేండ్ల పాటు సేవలు...
- అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యం...
- ఎమ్మెల్యే రంగారెడ్డి, రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్
- చైర్మన్ రాం రెడ్డి ల సహకారంతో వార్డు అభివృద్ధి..

తుర్కయంజాల్, సాయి సూర్య : ప్రజలిచ్చిన అవకాశం తో ఐదేండ్లపాటు కౌన్సిలర్ గా అందించిన సేవలు ఎంతో సంతృప్తి నిచ్చాయని టి. పి. సి. సి సభ్యులు,తాజా మాజీ కౌన్సిలర్ కాకుమన్ సునీల్ అన్నారు. కౌన్సిలర్ పదవి కాలం పూర్తయిన సందర్భంగా 18 వ వార్డు కాలనీవాసులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ సాయి సూర్య ప్రతి నిధి తో మాట్లాడుతూ

చిన్న వయసులోనే ప్రజా సేవ చేయడానికి ప్రజలు ఆశీర్వదించారని ,అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు.

గడిచిన ఐదేళ్లలో 18 వ వార్డులు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేశానన్నారు.వార్డు అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదని అన్నారు. భవిష్యత్తులో ప్రజల ఆకాంక్ష మేరకు ఉన్నత పదవులు పొంది ప్రజా సేవకు పాటుపడతానని అన్నారు.కౌన్సిలర్ గా సేవచేసే అవకాశం కల్పించినందుకు వార్డు ప్రజలకు, పలు కాలనీల వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత ఐదేళ్ల కాలంలో సునీల్ అభివృద్ధి కోసం చేసిన కృషి చాలా గొప్పదని వారు పేర్కొన్నారు. 18వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసినందుకు సునీల్ కు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే కాలంలో రాజకీయాలలో ఇంకా ఎదగి ప్రజా సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె.ఆరోగ్యం, చర్చ్ కమిటీ సభ్యులు అడ్డగట్ల రాజు , అశోక యూత్ ప్రెసిడెంట్ ఆకురాతి రాకేష్, 18వ వార్డ్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ పోలిశెట్టి వినయ్, కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.